# సెంటర్ సెన్సేషన్

## గంటి రమాదేవి అద్వైత అనుభవం



హో టల్

'రూబీ' లో డీలక్స్ డబల్ రూం!

గోదావరి మీద నుంచి వచ్చే పైరగాలిలా వీస్తూ వుంది, వోల్టాస్ ఎ.సి నుంచి వచ్చే గాలి.

రంతిదేవ్‌కి అలాటి చల్లటి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కూడా చెమటలు పదుతున్నాయి.

ఎదురుగా మంచంమీద వెల్లకిలా పడుకుని వుంది బిందు.

కవ్వింపుగా నవ్వుతుంది.

ఆకాశ నీలంరంగు పోలియారన్ చీర, ఎ. మీద కొంత మేర పరచుకుని అంత మేర బిందుని నగ్నంగా చూపుతోంది.

కెంపులాటి పెదాల వెనక, మల్లెల్లాటి దంతాలు. మంద్రగా ప్రసరించే కాంతిలో కైపు అంటే నిర్వచనం చెపుతున్నాయి. పింక్ కలర్ జాకెట్ బిగుతుగా! చేతులు మాత్రం చిలకాకుపచ్చ రంగులో వున్నాయి.

"రంతీ! ఒక ప్రశ్న? మనిషికి, జంతువుకి ఒక తేడా వుంది— అదేమిటి?—"బిందు ప్రశ్నించింది.

రంతిదేవ్ మనసంతా కలవరంగా వుంది.

ఇప్పుడు తన దగ్గర యాభై వేలున్నాయి!

యాభై వేలు!

నీలి రంగు చీరెలకు, చిలాకాకు పచ్చరంగు జాకెట్లుకు, కెంపులాంటి పెదాలకు (రంతిదేవ్ అంత వరకే చూశాదు) యాభైవేలు— టూ మచ్.

పొలం అమ్మి డబ్బు తెమ్చుకుంటున్నాదు సేఠ్ మీసంచంద్ మోనం లాల్ దగ్గరనుండి.

బిందు మీసంచంద్ సెక్రటరీలా వుంది.

నాలుగయిదు రోజుల పరిచయం—

జిగేల్మనేటట్టు వుంటుంది బిందు.

పాలరాయిలా నున్నగా వుండే ఆ వంటిని ఒక్కసారి నిమరాలని ఎవరికైనా వుంటుంది.

రంతిదేముదు కోడె వయస్సులో వున్న ఆవుపోతులా వున్నాదు. మరీ ఎక్కువగా అనిపించింది.

అద్భుతమైన అవకాశం!

ఏకాంతం!!

లోపల ఇంకేమీ అందాలున్నాయో మూడాలన్న ఆరాటం!!!

తొందర!!

కాని—

యాభై వేలు!!

బిందులాంటి అందమైన యువతి తనలాటి వాడిదగ్గరకు ఎందుకు వస్తుంది?

తనే రూం ఎందుకు బుక్ చేస్తుంది??

తన డబ్బుతో డ్రింక్స్ ఎందుకు తెప్పిస్తుంది???

పుస్తకంలా తెరుచుకుని తనని

---

పెద్దలకు మాత్రమే

ఇప్పుడు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్న వాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకం నుంచి వేరైపోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు చదువుకోవడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

పూర్తిగా 'స్టడీ' చెయ్యమని ఎందుకు ఆఫర్ చేస్తుంది????

బాగా పండిన మొగలి పువ్వు రంగు శరీరం, బలమైన ఎత్తులు, స్వచ్ఛమైన వంటి ఛాయ, కవ్వించే "నో మాన్స్‌లాండ్", అందులో దిగుడు బావిలా నాభి. మెత్తని జున్నులా లయగా చలిస్తూ ఆ ప్రదేశం!

ఎందుకు చేస్తుంది?

తన యాభై వేల కోసం!

యాభైవేలు!!

పాంటు పైన లోపల బనీనులో వున్నాయి పెళపెళలాడే రూపాయలు.

మొత్తం యాభై ఒక్కవేలు వచ్చింది.

ఖర్చులకని (సెక్రటేరియట్ సర్వీసెస్, స్టాంపులు, ఇతరాలు) వెయ్యి రూపాయలు తీసుకుంది బిందు, సేట్ మోసంలాల్ ఆఫీసులో.

డబ్బు తీసుకుని ఆటోలో వస్తువుంటే, తన మారుతి 1000లో ఫాలో అయినట్టుంది.

'రూబీ' ఆ నగరంలో అతి మోడరన్ ఫైవ్‌స్టార్ హోటల్, అక్కడ గది అద్దె 1150 ప్లస్ లగ్జరీటాక్స్ – మొత్తం పదిహేను వందలు.

తర్వాత డ్రింక్స్!

జీడిపప్పు, చిప్స్, ఖారా!

ఇవన్నీ బిందు ఎందుకు చేస్తుంది!!

మారుతీలో తిరిగే బిందు ఆ ప్లాటుఫాం కాల్‌గరల్ కాదు. చాలా కాస్ట్లీ

అమ్మో యాభై వేలు–

ఇవి పోగొట్టుకోకూడదు– ఈ యాభై వేలలో తన జీవితమే వుంది.

"రంతీ! నా ప్రశ్నకు బదులు లేదు?"

"ఆం...ఆ....ఏమో" నీళ్ళు నమిలాడు రంతిదేవ్! ఎలా తప్పించుకోవాలి!

గుడ్ బై చెప్పి వెళ్ళొచ్చు.

మరీ– ఈ సెక్సీణీ, హస్కీణీ (హస్కీగా నవ్వేది) ఈ కర్వీణి (కర్వ్స్ వున్నదీ) మళ్ళీ ఇంకో జన్మ ఎత్తినా దొరకదు. మంచి అవకాశం – ఖరీదైన విదేశీ సారా వంట్లో వుంది. ఆ రకంగా ఆమె విలువ పెరిగింది కదా!

ఎలా వదిలి వెళ్ళడం? వెళ్ళి జీవితాంతం కుమిలిపోవడమా!

అయిదు నిమిషాల పొందు కోసం యాభైవేలు ఇచ్చుకోవడమా!

నిమిషానికి పదివేలు!

మరి రెండు నిమిషాలే వుంటే!

నిమిషానికి పాతిక వేలు – చాలా ఖరీదైన అనుభవం కాని – బట్ – ఇటీజ్ వర్త్. తన దగ్గర యాభై లక్షలున్నా మళ్ళీ బిందూలాంటి యవ్వనవతి కనబడకపోవచ్చు. కనబడినా పరిచయం కాకపోవచ్చు. ఇలాంటి అవకాశమే రాకపోవచ్చు. వచ్చినా అప్పుడు భార్యాబంధం వుంటే సంకోచం! అదీ లేకపోవచ్చు – అప్పుడు వీర్యశక్తి లేకపోవచ్చు.

ఒక ప్రక్క యాభైవేలు!

ఓ ప్రక్క అరుదైన అనుభవం!!

ఫ్లాష్‌లా ఒక ఆలోచన వచ్చింది!

అదే టైములో మరో తటిల్లత మెరిసింది గదిలో. బిందు నవ్వుతూ పైనున్న చిలకాకు పింక్ కలరు కలిసి మంచం క్రింద వేలాడుతున్నాయి. అమృత భాండాలు–

రంతిదేవ్ శరీరంలో 'పినటూబూ' అగ్ని పర్వతం లోలోపల అంతరాళల్లో స్వల్పర్‌ని రగిలించింది.



మరి యాభైవేలు?

"బిందు–నేనిప్పుడే వస్తాను – అలాగే వుండు–" అన్నాడు రంతిదేవ్–

"ఇదే పొజిషన్లోనా?" కవ్వింపుగా అంది బిందు.

రంతిదేవ్ గబగబా క్రిందికి వచ్చాడు – ఖాళీగా వుంది లిఫ్టు. గ్రౌండ్ లెవల్‌కి చకచకా చేరుకున్నాడు. రిసెప్షన్‌లో గుమాస్తా బద్ధకంగా ఆవలిస్తున్నాడు.

హోటలు బయటకు వచ్చాడు రంతిదేవ్!

పార్కింగ్ లాటులో కార్లు! ఆటోలు. ఒక ఆటో దగ్గర ఆగాడు.

లోపలకు తొంగిచూశాడు –

ఎవరూ లేరు!

చుట్టూరా చూశాడు – నిర్మానుష్యంగా వుంది!!

గబుక్కున బనీనులో దాచుకున్న కవరు బయటకు తీసాడు. ఆటో సీటు ఓ పక్కన చిన్న 'చీలిక' వుంది. అందులో కవరుతోపాటు యాభై వేలున్న కవరు. ఎత్తుగా కనపడకుండా సర్దాడు.

ఎవరికీ అనుమానం రాదు.


ఆటో నెంబరు చూశాడు ఎపిఎక్స్ 7438.

పది సార్లు మననం చేసుకున్నాడు.

గబుక్కున లిఫ్టు దగ్గిరకు వచ్చాడు.

నిమిషాల్లో గదిలో వున్నాడు.

**సెంటర్ సెన్సేషన్ కథల పోటీల**



బిందు సీలింగ్ కేసి చూస్తూ అలాగే వుంది—

అయితే చిన్న సవరింపు, సడలి ంపు....

ఓ మాదిరిగా వున్న నీలి రంగు ఇప్పుడు పక్కమీద కనపడటం లేదు— బెడ్ తన ఒరిజనల్ కలర్‌లో వుంది. నీలిరంగు చీరె, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో కలసి పోయి, టైల్స్ ఫ్లోరింగ్‌తో చేరి వూసులాడుకుంటున్నాయి.

రంతిదేవ్‌లో పినటూబూ పర్వతం బద్దలయింది.

ఆ లేత కాంతిలో బిందు బేబీ అప్పుడే పుట్టిన వాళ్ళ డ్రస్సులో వుంది.

"బిందూ! కాసుకో నీ ప్రశ్నకు నా ఆన్సర్! మనిషికీ జంతువుకీ తేడా కదూ! విను — జంతువు ఆకలేసినప్పుడే తింటుంది. మనిషి ఆకలి లేకపోయినా తింటాడు. కోరిక లేకపోతే జంతువులు కలియవు. మనుషులల్లా కాదు."

బిందు కొంటెగా నవ్వి అంది

"ఇది మీ అమ్మమ్మ కాలంలో అతి తెలివైన సమాధానం కామోసు— అది కాదు—"

"మరి?"

"జంతువులకు ప్రిరలుండవ్?" అంది విరగబడి నవ్వుతూ.

కొన్ని సమయాల్లో ఆడది మరీ 'రేబిడ్' గా వుంటుంది. అప్పుడు ఎంతటి సూర్యతేజుడైనా అనంతమైన బ్లాక్‌హోల్‌లోకి చటుక్కున పీల్చుకోబడతాడు— అప్పుడు తల వంపులు తప్పవు.

రంతిదేవ్ తలుపు బిగించాడు. షర్ట్ అండ్ ప్యాంట్ హేంగర్‌కి తగిలించాడు.

నెమ్మదిగా దగ్గరిగా వచ్చాడు బిందుకు.

నిప్పుల మీద నడిచే మనిషిలా! టెన్షన్‌తో—

సింహాన్ని ఎదుర్కొనే గ్లాడియేటర్‌లా -- వీరత్వంతో

"మరో ప్రశ్న రంతీ— నువ్వు మైనస్ జీరో ఏంటి?"

'ఈ లైవ్‌లో లెక్కలేమిటీ? — అయినా నాలో జీరో లేకపోవట మేమిటి'—"

"మరి నాకుందిగా — అందుకే —" అంది బిందు.

దాన్లోని అంతరార్థం గ్రహించి జివ్వుమంది రంతిదేవ్ శరీరం.

రంతీదేవ్ పట్టులాటి బిందు శరీరం మొదటి సారి తాకాడు. మొదటిసారి కురిసే క్షుర మేఘంలా నల్లమొహం వేసాడు రంతిదేవ్! చల్లటి గాలికి ఇక కుంభ వృష్టే!

అదే సమయంలో!

మెదడులో బాంబు పేలినట్టు ఒక ప్రశ్న?

యాభై వేలు సురక్షితంగా వున్నాయి.

మరి బిందు ఇవన్నీ వూరికే ఎలా చేస్తుంది? వీటన్నింటికీ రమారమి అయిదు వేలవదా?

"నిన్ను మొదటిసారి చూసినప్పుడు నీ "బాడీ" అంచనా వేసాను. నా అంచనాకు మించి వున్నావ్? కమాన్ — ఆన్ — ఆన్ — ఆన్ మీ—" బిందు అంటోంది.

రంతిదేవ్ గబుక్కున లేచాడు — లేచి అన్నాడు.

"నా దగ్గర డబ్బు లేదు—"

విచాల్లు లేచింది బిందు. ఆమె మొహం ఎర్ర కమలంలా కంది పోయింది.

సిగ్గుతో! అవమానంతో! లజ్జతో—

గబ గబా డ్రస్ చేసుకుంది—

ఆంధ్రభూమి

సెంటర్ సెన్సేషన్

కథ మూడవ పేజీ

చదువుతున్నారు.

యూ ఫూల్! నాకు నీతి లేదనుకున్నావా? నువ్వు నాకు ఖర్చులకు వెయ్యిరూపాయలిచ్చావ్? ఇచ్చానని అనుకున్నావ్? నిజానికి నువ్వు ఇచ్చినవి ఐదువేలు. "వంద రూపాయల' నోట్లనుకుని, పది "అయిదు వందల' రూపాయల నోట్లిచ్చావ్? అవి ఇవ్వాలని నీ వెనకే వచ్చాను. నువ్వు మనసున్న మగాడివనుకున్నాను. అందుకే నీతో సర్దాగా వుందామని మూడువేలు నా స్వంత డబ్బు ఖర్చు పెట్టాను — ఇప్పుడు తెలిసింది — యూ ఆర్ మీనెస్ట్ స్కంక్! ఛీ, ఛీ — అందుకే నీ మిగిలిన నాలుగు వేలు ఇవ్వను — గో టు హెల్ —" అని విస విసా గది దాటి వెళ్ళిపోయింది.

అవాక్కయి చూశాడు రంతిదేవ్!!"

నాలుగు వేలు పోయాయి—

అపురూపమైన అనుభవం నోటి వరకు వచ్చి బుగ్గిపాలయింది.

పది నిమిషాల తర్వాత—

నీరసంగా బయటకు వచ్చాడు. రంతిదేవ్ — పార్కింగ్ స్థలం ఖాళీగా వుంది.

"ఆటో — ఎవిఎక్స్ 7438 — కాదు ఎజెఎక్స్ 7348 ఉహూ — ఎవైఎక్స్ 7483 — ఏవి — ఏ నెంబరు — ఏ నెంబరు — అది దాని సీటు క్రింద యాభై వేలు ఆటో నెంబరెంత? అయ్యో యాభై వేలు—" ఏడుస్తూ, గొణుక్కుంటున్నాడు రంతిదేవ్.

**-వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్**

# కన్సొలేషన్ బహుమతి పొందిన కథ